అధ్యాయం – 7

## పెన్షన్ మరియు వార్షికాదాయాలు

పెన్షన్ మరియు బీమా ఉత్పత్తులు పరస్పరం వ్యతిరేకం, కానీ వాటిలో ఉమ్మడి స్వభావం "రక్షణ ఏర్పాటు".
పెన్షన్: ఎక్కువ కాలం జీవిస్తే ఆర్థిక పరమైన వాయిదాల ద్వారా ఆదుకుంటుంది.
బీమా పాలసీ: అకాల మరణం సంభవిస్తే కుటుంబానికి ఆర్థిక ఏర్పాటును చేస్తుంది.

యాన్యుటీలు 2 రకాలు:
1. తక్షణ యాన్యుటీ: ఒక యాన్యుటెంట్ తన ప్రారంభ పెట్టుబడి పెట్టగానే, చెల్లింపులు అందుకుంటాడు.
2. వాయిదా యాన్యుటీ: డిఫర్డ్ యాన్యుయిటీ కొనుగోలు చేసిన తేదీకి, ఆ యన్యుయిటీ చెల్లింపులు మొదలయ్యే కాలానికి మధ్యలో ఉన్న టైం పీరియడ్ ని సేకరణ కాలం (Deferement period) అంటారు.

పెన్షన్ సంభదిత కాంటిజెన్సీలు (అనుకోని ఖర్చులు):
1. కాల దీర్ఘత రిస్క్ (Longer Life Risk): ఒక వ్యక్తి దీర్ఘ కాలం జీవించి ఉండడం కూడా ఒక రకమైన రిస్కు.
2. ద్రవ్యోల్బణం (Inflation): రిటైర్ మెంట్ తరువాత ద్రవ్యోల్బణం లేదా ధరల పెరుగుదల వలన సంభవించే ఆదాయ క్షీణత రిస్కు.
3. పెట్టుబడి రిస్క్ (Investment Risk): మార్కెట్లో పెట్టుబడుల విలువల పతనం వలన కలిగే రిస్కు.
4. ఆదాయాలను భర్తీ చేసే రిస్క్: రిటైర్ మెంట్ తరువాత తమ జీవన ప్రమాణాలను మార్చుకోలేరు. చివరి జీతం స్థాయి ఖర్చులు భర్తీ.

01. పబ్లిక్ పెన్షన్లు ఎవరు అందిస్తారు ?
A) రాష్ట్రం (గర్నమెంట్)
B) యజమానులు
C) బీమా సంస్థలు
D) NGO లు లేదా ప్రభుత్వేతర స్వచ్ఛంద సంస్థలు — A

02. స్థిర బెనిఫిట్ వార్షికాదాయంలో (fixed benefit annuity) పెట్టుబడి రిస్కుని ఎవరు భరిస్తారు ?
A) బీమా సంస్థ
B) బీమాదారు
C) రాష్ట్రం
D) రిస్క్ పూల్ — A

03. ఈ క్రింది వాటిలో ఏ స్టేట్ మెంట్లు ఒప్పు ?
1) స్టేట్ మెంట్ 1: ప్రతి పెన్షన్ ఒక వార్షికాదాయం 2) స్టేట్ మెంట్ 2: ప్రతి వార్షికాదాయం ఒక పెన్షన్
A) 1 మరియు 2 ఒప్పు
B) 1 మరియు 2 తప్పు
C) 1 ఒప్పు మరియు 2 తప్పు
D) 1 తప్పు మరియు 2 ఒప్పు — C

04. ఈ క్రింది వాటిలో ఏ రిస్కుని పెన్షన్ తీర్చలేవు ?
A) జీవితాంతం
B) ద్రవ్యోల్బణం
C) పెట్టుబడి రిస్క్
D) అకాల మరణం — D

05. వార్షికాదాయాల (annuities) సంబంధంగా "లిక్విడేషన్ పీరియడ్" దేన్ని సూచిస్తుంది ?
A) వార్షికాదాయం కొనుగోలు మరియు చెల్లింపులు ప్రారంభమయ్యే మధ్య పీరియడ్
B) బీమా సంస్థ వార్షికాదాయ చెల్లింపులు చేసే పీరియడ్
C) కార్పస్ ని నిర్మించడానికి పట్టే పీరియడ్
D) దివాలా తీసిన పీరియడ్ — B

06. వార్షికాదాయ మొత్తం ఈ క్రింది విషయాలపై ఆధారపడుతుంది:
1) ధనంలో పెట్టుబడి మొత్తం 2) పెట్టుబడి పీరియడ్ 3) రిటర్న్ రేట్ 4) వార్షికాదాయం చెల్లింపుల సమయం
A) 1 మరియు 2
B) 1,2 మరియు 3
C) 1,3 మరియు 4
D) 1,2,3 మరియు 4 — D

07. ఈ క్రింది వాటిలో ఏది వార్షికాదాయం మొత్తం చెల్లించాల్సి ఉండే దానికి వ్యతిరేక సంభంధంను కలిగి ఉంటుంది ?

1) ధనంలో పెట్టుబడి మొత్తం 2) పెట్టుబడి పీరియడ్ 3) రిటర్న్ రేట్ 4) వార్షికాదాయం చెల్లింపుల అవధి కాలం

A) 1 మాత్రమే
B) 2 మాత్రమే
C) 3 మాత్రమే
D) 4 మాత్రమే D

08. పెన్షన్లతో అనుభంధం కలిగి ఉన్న మౌలిక లేదా ప్రాధమిక కంటింజేన్సీ ఏది ?

A) మరణం
B) మోర్బిడిటీ
C) పదవీ విరమణ తరువాత ఆదాయ భద్రత
D) అంగ వైకల్యం C

09. ఈ క్రింది వాటిలో సాధారణ వార్షికాదాయాన్ని (ordinary annuity) సూచించే చక్కని వర్ణన ఏది ?

A) నిర్ధారిత సమాన సమయాంతరాలలో (time intervels) నిరంతరాయంగా నగదు వస్తూ ఉండటం
B) నిర్దిష్ట సమాన టైం పీరియడ్ వరకూ నగదు వస్తూ ఉండటం
C) సమాన సమయాంతరాలలో నిరంతరాయంగా ఏకమొత్తంలో నగదు వస్తూ ఉండడం
D) నిర్దిష్ట సమాన టైం పీరియడ్ వరకూ ఏక మొత్తంలో నగదు వస్తూ ఉండడం B

10. ఈ క్రింది ఎంపికలలో వార్షిక ఆదాయంలోకి రాని దానిని ఎంపిక చేయండి:

A) ఈనాడు రూ.2000 అందుకుంటే, వచ్చే ఏడాది రూ.2000 ఆ పై 2 ఏళ్ళకి రూ.2000 అందుకోవడం జరుగుతుంది
B) ఎలెక్ట్రిసిటీ బిల్లు
C) కారు చెల్లింపులు
D) మార్టిగేజ్ తనఖా చెల్లింపులు B

11. సాధారణ వార్షిక ఆదాయంలో, చెల్లింపులు ప్రతీ పీరియడ్ ___________ చేయబడతాయి, అందుకోబడతాయి.

A) ప్రారంభంలో
B) చివరలో
C) మెచ్యూరిటిపై
D) కాలం చెల్లడానికి 6 నెలల ముందు B

12. ___________ వార్షికాదాయం ఒక అపరిమిత జీవితానికి సంబందించినది. దీనిలో నిరంతర వార్షిక చెల్లింపులు ఉంటాయి.

A) APR (Annual Percentage Rate)
B) అప్పులను తీర్చుటకు సంచిత నిధిని ఏర్పాటు చేయడం (Amortised Loan)
C) శాశ్వతత్వం (Perpetuity)
D) అసలు (Principle) C

13. ____________ పదం ప్రభుత్వ శాసనాధికారంలో కొంత స్థాయి కలిగిన పెన్షన్లను సూచించడానికి ఉపయోగిస్తారు ?

A) ఇన్సురెన్స్ పెన్షన్ ఫండ్
B) పబ్లిక్ పెన్షన్ ఫండ్
C) ప్రైవేటు పెన్షన్ ఫండ్
D) మార్కెట్ పెన్షన్ ఫండ్ B